క్లుప్తంగా

అన్నదాత సుఖీభవ

సంగారెడ్డి క్రైమ్ : పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో పట్నం మాణిక్యం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి సోమవారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. నాణ్యతతో కూడిన అన్నదానం చేస్తున్నారని ప్రజలు ప్రశంసలు కురిపించారు. ఈ కార్యక్రమం నేటికి 67వ వారానికి చేరిందని పట్నం రవితేజ పేర్కొన్నారు. కార్యక్రమంలో పట్నం మాణిక్యం ఫౌండేషన్ చైర్మన్ పట్నం రవితేజ, ఫౌండేషన్ సభ్యులు మణి, బాషా ఇతరులు పాల్గొన్నారు.

గాలికుంటు టీకాలు తప్పనిసరి


గేదెకు టీకా వేస్తున్న పశువైద్య సిబ్బంది

రాయికోడ్(అందోల్): మండలంలోని హుల్గేర గ్రామంలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. మండల పశువైద్యాధికారి డాక్టర్ పాండెస్ ఆధ్వర్యంలో వెటర్నరీ అసిస్టెంట్ దేవిదాస్ సిబ్బంది గనితో కలిసి గ్రామంలోని పశుపోషకుల ఇళ్లకు వెళ్లి టీకాలు వేశారు. పోషకులకు గాలికుంటు వ్యాధి వ్యాప్తి లక్షణాలు, ముందస్తు చర్యలు, పశుసంవర్ధక శాఖ అందిస్తున్న ఉచిత సేవలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. సీజనల్ వ్యాధుల వ్యాప్తి, నివారణ పశుపోషకులు తెలుసుకోవాలని సూచించారు.

అంగన్‌వాడీ కేంద్రం ప్రారంభం


అంగన్‌వాడీ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న నిర్మలారెడ్డి

సంగారెడ్డి రూరల్: సంగారెడ్డి పట్టణం 22వ వార్డు పరిధిలోని రాంనగర్‌లో అంగన్‌వాడీ కేంద్రాన్ని టీజీఐఐసీ చైర్ పర్సన్ నిర్మలారెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వార్డు మహిళలు, పిల్లల కోసం ఎస్‌డీఎఫ్ నిధులు రూ.20 లక్షలతో అంగన్‌వాడీ కేంద్రాన్ని నిర్మించినట్లు తెలిపారు. వార్డులోని గర్భిణులు, పిల్లలు అంగన్‌వాడీ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ విజయలక్ష్మి, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ తోపాజి అనంత కిషన్, కూన సంతోష్ నాయకులు పాల్గొన్నారు.

డ్రైనేజీ సమస్య పరిష్కారం


కాలువను శుభ్రం చేస్తున్న కార్మికులు

జిన్నారం(పటాన్‌చెరు): బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని లక్ష్మీనగర్‌లో పారిశుద్ధ్య సమస్యతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. విషయం తెలుసుకున్న జిల్లా ఐఎన్టీయూసీ ఉపాధ్యక్షుడు లక్ష్మారెడ్డి సమస్యను మున్సిపల్ అధికారులకు విన్నవించారు. ఈ మేరకు స్పందించిన కమిషనర్ మంగతాయారు పారిశుద్ధ్య సిబ్బందితో మురుగుకాల్వలను శుభ్రం చేయించారు. అధికారులకు ధన్యవాదాలు తెలిపారు.

ఎల్‌ఐసీ ఏజెంట్ల నిరసన


నిరసన తెలుపుతున్న ఏజెంట్లు

జహీరాబాద్ టౌన్: పాలసీలపై బోనస్ పెంచి జీఎస్టీని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం ఎల్‌ఐసీ కార్యాలయం వద్ద ఏజెంట్లు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా లైఫ్ ఇన్సూరెన్స్ ఏజెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జహీరాబాద్ అధ్యక్షుడు విఠల్‌గౌడ్ మాట్లాడుతూ.. ఎల్‌ఐసీ యాజమాన్యం తిరోగమన నిర్ణయాలు తీసుకుంటుందన్నారు. ఏజెంట్ల కమిషన్ 35 శాతం నుంచి 28 శాతానికి తగ్గించడం దారుణమన్నారు. పాలసీలను పాత పద్ధతిలోనే కొనసాగించాలన్నారు. పాలసీ హామీ లక్ష నుంచి రూ. 2 లక్షల వరకు పెంచడం వల్ల గ్రామీణ ప్రజలు పాలసీ చేయడం కష్టమవుతుందన్నారు. యాజమాన్యం స్పందించి తమ డిమాండ్లను నెరవేర్చాలని కోరారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి తేజారెడ్డి, కోశాధికారి ప్రవీణ్, నాయకులు కిష్టన్న, వెంకటేశం పాల్గొన్నారు.

ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ

రామచంద్రాపురం(పటాన్‌చెరు): రామచంద్రాపురం పట్టణంలోని సండే మార్కెట్‌లో నవంబర్ 2న సదర్ ఉత్సవాలు నిర్వహించనున్నట్లు కమిటీ సభ్యులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా సోమవారం సదర్ వేడుకల ఆహ్వాన పత్రికను ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి ఆవిష్కరించారు.

సీడీసీ చైర్మన్‌గా అబ్దుల్ ముబీన్

జహీరాబాద్: జహీరాబాద్ సీడీసీ చైర్మన్‌గా ఎం.డీ.అబ్దుల్ ముబీన్ నియమితులయ్యారు. సోమవారం ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. డైరెక్టర్లుగా అల్గోల్ గ్రామానికి చెందిన గంగారపు మల్లారెడ్డి, సజ్జారావుపేట తండాకు చెందిన చిన్నా రాథోడ్‌లను నియమించింది. ఏడాది కాలంగా ఖాళీగా ఉన్న సీడీసీ చైర్మన్ పదవిని ఎట్టకేలకు భర్తీ చేసింది.

బలవంతపు భూసేకరణ ఆపాలి


కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తున్న రైతులు, నాయకులు

- 2013 భూసేకరణ చట్ట ప్రకారం పరిహారం చెల్లించాలి
- సీపీఎం జిల్లా కార్యదర్శి జయరాజు

సంగారెడ్డి ఎడ్యుకేషన్: పటాన్‌చెరువు మండలంలోని పెద్ద కంజర్లలో బలవంతపు భూసేకరణను వెంటనే ఆపాలని సీపీఎం జిల్లా కార్యదర్శి జయరాజు డిమాండ్ చేశారు. 2013 భూసేకరణ చట్ట ప్రకారం రైతులకు పరిహారం చెల్లించాలని కోరారు. సోమవారం పెద్ద కంజర్ల గ్రామ రైతులు కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జయరాజు మాట్లాడుతూ.. గ్రామంలో సర్వే నంబర్ 120, 121, 125ల్లో రైతుల నుంచి ప్రభుత్వం సేకరిస్తున్న బలవంతపు భూసేకరణను వెంటనే ఆపాలన్నారు. రైతులకు న్యాయం జరిగే వరకు సీపీఎం పార్టీ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. భూములు కోల్పోయిన రైతుల కుటుంబాలకు 300 గజాల ఇళ్ల స్థలం ఇవ్వాలన్నారు. హెచ్ఎండీఏ అధికారులు రైతులకు ఎలాంటి నష్టపరిహారం ఇవ్వకుండా బలవంతపు భూసేకరణ చేపట్టడం దుర్మార్గమన్నారు. హెచ్ఎండీఏ చర్యల వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం ఒక ఎకరాకు 15 లక్షల 75 వేల రూపాయల చొప్పున ప్రకటించినా, సుమారు 100 మంది రైతులకు నేటికీ నష్టపరిహారం అందలేదని వాపోయారు. గ్రామంలో గ్రామసభ నిర్వహించకుండా రైతులకు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా హెచ్ఎండీఏ భూములను తీసుకోవడంపై మండిపడ్డారు. బలవంతంగా భూసేకరణ చేపడితే రైతుంతా కలిసి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ ధర్నాలో వ్యకాస జిల్లా కార్యదర్శి నర్సింలు , మాజీ ఎంపీటీసీ సభ్యులు వీరగళ్ల జంగయ్య, నర్సింలు, దుర్గయ్య, నాగేష్ నాగభూషణం, గ్రామ రైతులు, పెద్దలు పాల్గొన్నారు.

సెట్విన్ శిక్షణా కేంద్రం ఏర్పాటు


మాట్లాడుతున్న మంత్రి పొన్నం ప్రభాకర్, సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ గిరిధర్‌రెడ్డి

జహీరాబాద్: జహీరాబాద్‌లో సెట్విన్ శిక్షణా కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నట్లు సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ ఎస్.గిరిధర్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం హైదరాబాద్‌లోని సెట్విన్ ప్రధాన కార్యాలయాన్ని రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సందర్శించారు. ఈ సందర్భంగా అధునాతన వసతులతో రూపొందించిన సంస్థ కార్యాలయాన్ని గిరిధర్‌రెడ్డితో కలిసి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. గిరిధర్‌రెడ్డి మాట్లాడుతూ.. ఇప్పటికే భవనానికి మరమ్మతు పనులు చేపట్టామన్నారు. త్వరలోనే జహీరాబాద్, హుస్నాబాద్, నల్గొండ, మహబూబ్‌నగర్, జడ్చర్ల ప్రాంతాల్లోనూ శిక్షణా కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. నిరుద్యోగులకు శిక్షణ అందించి వారికి ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో పని చేస్తున్నట్లు చెప్పా రు. కార్యక్రమంలో సెట్విన్ మేనేజింగ్ డైరెక్టర్ వేణు గోపాల్‌రావు, అకౌంట్స్ ఆఫీసర్ సురేష్‌బాబు, మేనేజర్ మొయి జ్, మున్సిపల్ మాజీ చైర్మన్ సుభాష్ పాల్గొన్నారు.

పొగాకు రహిత యువతగా మార్చుద్దాం

పొగాకు జిల్లా నియంత్రణ విభాగ అధికారి విష్ణువర్ధన్ రెడ్డి



అవగాహన కల్పిస్తున్న విష్ణువర్ధన్ రెడ్డి

పటాన్‌చెరు టౌన్: పొగాకు రహిత యువతగా మార్చుద్దామని పొగాకు జిల్లా నియంత్రణ విభాగ అధికారి విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. సోమవారం పటాన్‌చెరు బస్టాండ్ పరిసరాల్లో, ఐడీఏ బొల్లారం పారిశ్రామికవాడ ప్రాంతాల్లో పొగాకు నియంత్రణపై ర్యాలీ నిర్వహించి, ప్రతిజ్ఞ చేయించారు. పొగాకు వాడకం ద్వారా కలిగే దుష్పరిణామాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. యువత పొగాకు వాడకం విచ్చలవిడిగా పెరిగిందని, ఈ విషయమై కేంద్ర ప్రభుత్వం 60 రోజులు టోబాకో ఫ్రీ యూత్ క్యాంపెయిన్ 2.0 ప్రారంభించిందన్నారు. పొగాకు రహిత గ్రామాలు, విద్య సంస్థలుగా తీర్చిదిద్దడం లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని తెలిపారు. యువత సిగరెట్, జర్దా, గుట్కా, పాన్‌మసాలాలు సేవించి చిన్న వయసులోనే వివిధ రకాల క్యాన్సర్, గుండె జబ్బులు, ఊపిరితిత్తులు వ్యాధుల బారిన పడుతున్నారు. ఆరోగ్యశాఖ వారు నిరంతరం అవగాహన కార్యక్రమాలు, ముఖ్యంగా టెలిమానస్ 14416 ద్వారా కౌన్సిలింగ్ ఇస్తున్నామని చెబుతున్నారు. అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎన్‌సీడీ క్లీనిక్ నందు, బీపీ, షుగర్, క్యాన్సర్ సంబంధించిన ప్రాథమిక పరీక్ష నిర్వహించి వాళ్లకు సలహాలు సూచనలు ఇస్తున్నారని చెప్పారు. పొగాకు ఉత్పత్తులను బహిరంగ ప్రదేశంలో సేవిస్తే జరిమానా విధిస్తామని హెచ్చరించారు. ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యతగా భావించి పొగాకు దూరంగా ఉండాలని సూచించారు.


మంత్రికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఎమ్మెల్యే

మంత్రి పొంగులేటికి సన్మానం

నారాయణఖేడ్: మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని సోమవారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో ఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువాతో సన్మానించి, పుష్పగుచ్ఛాన్ని అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

కరాటే పోటీల్లో వెండి పతకం


లాస్యను అభినందిస్తున్న నిర్వాహకులు

జహీరాబాద్: కరాటే పోటీల్లో జహీరాబాద్‌కు చెందిన విద్యార్థిని బిల్లిపురం లాస్య ప్రతిభను కనబరిచి వెండి పతకం సాధించింది. సోమవారం హైదరాబాద్‌లోని మొయినాబాద్‌లో నిర్వహించిన టోర్నమెంట్‌లో మెలుహా ఇంటర్నేషనల్ పాఠశాల తరపున పాల్గొని పతకాన్ని సాధించినట్లు లాస్య తండ్రి మాధవరెడ్డి పేర్కొన్నారు. లాస్యను పలువురు అభినందించారు.

ఆస్పత్రి క్యాంటీన్ తనిఖీ

సంగారెడ్డి: జిల్లా ఆస్పత్రి క్యాంటీన్‌ను సోమవారం జిల్లా ఫుడ్ ఇన్‌స్పెక్టర్ అమతశ్రీ తనిఖీ చేశారు. కిచెన్ సర్వీస్‌కు సంబంధించి ఆరా తీశారు. భోజనశాల, ఆహారం సరఫరా, సిబ్బంది వివరాలు వంటశాల పరిశుభ్రతపై నిర్వాహకులకు పలు సూచనలు, ,సలహాలు ఇచ్చారు. ఆస్పత్రి సూపరింటెండెంట్ అనిల్‌కుమార్ తదితరులు ఉన్నారు.

సీఎం సహాయనిధితో లబ్ధి


చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే, కౌన్సిలర్లు

సదాశివపేట (సంగారెడ్డి): సీఎం సహాయనిధిని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని ఎమ్మెల్యే స్వగృహంలో మండలంలోని 38 మంది లబ్ధిదారులకు రూ.9,80,000 చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వైద్యపరంగా ఆపదలో ఉన్నవారిని ఆదుకునేందుకు సీఎంఆర్ఎఫ్ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. పార్టీలకు అతీతంగా నిధులు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ చింతా గోపాల్, కౌన్సిలర్లు,సతాని శ్రీశైలం, ఇంద్రమోహన్‌గౌడ్, శ్రీనివాస్, విద్యాసాగర్‌రెడ్డి, నసిరుద్దిన్, ముబిన్, నసీర్, కలీమ్, విరేశం, శివరాజ్‌పాటిల్, మండల పార్టీ అధ్యక్షుడు ఆంజనేయులు, మాజీ ఏఎంసీ చైర్మన్ గడీల సుధీర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీలు పాల్గొన్నారు.

సంగారెడ్డి : నియోజకవర్గంలోని సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే ప్రభాకర్ సోమవారం సంగారెడ్డి క్యాంప్ కార్యాలయంలో లబ్ధిదారులకు అందజేశారు. రెండు మండలాలు ,రెండు మున్సిపాలిటీలకు చెందిన రూ.3,039,500 విలువ గల చెక్కులు అందజేశారు.

సమన్వయంతో పని చేయాలి

ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి


అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

పటాన్‌చెరు: అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలోని నవ్య రోడ్డులో నూతనంగా నిర్మించనున్న పోలీస్‌స్టేషన్, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, మున్సిపల్ కార్యాలయానికి సంబంధించిన స్థలాలను ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఒక్కొక్క కార్యాలయానికి రెండు ఎకరాలు చొప్పున మొత్తం ఆరు ఎకరాలు కేటాయించారు. ఎవరికి ఇబ్బందులు తలెత్తకుండా పనులు ప్రారంభిస్తామని చెప్పారు. మూడుశాఖలు సమన్వయంతో పని చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, వైస్ చైర్మన్ నరసింహాగౌడ్, మున్సిపల్ కమిషనర్ జ్యోతిరెడ్డి, ఎమ్మార్వో రాధా, సీఐ నాగరాజు, స్థానిక కౌన్సిలర్లు పాల్గొన్నారు.

19మంది విద్యార్థులకు ఉద్యోగాలు


అపాయింట్‌మెంట్ ఆర్డర్ అందజేస్తున్న ప్రిన్సిపాల్

జహీరాబాద్: పట్టణంలోని ఆచార్య డిగ్రీకళాశాలలో సోమవారం నిర్వహించిన క్యాంపస్ సెలెక్షన్‌లో విద్యార్థులు ఉద్యోగాలు పొందారు. ఎంఎస్ఎన్ లేబరేటరీ ప్లాంట్ మేనేజర్ బాలక్రిష్ణ, హెచ్ఆర్ శంకర్‌రెడ్డిలు సెలెక్షన్‌లు నిర్వహించారు. మూడు రౌండ్లలో నిర్వహించిన సామర్థ్య పరీక్షలో 19 మంది విద్యార్థులు విజేతలుగా నిలించారు. ఉద్యోగాలు పొందిన వారికి ప్రిన్సిపాల్ చింతల హరికుమార్ నిర్వాహకులతో కలిసి అపాయింట్‌మెంట్ ఆర్డర్లను అందజేశారు. కార్యక్రమంలో తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జి ప్రతినిధి లక్ష్మణ్, కళాశాల డైరెక్టర్లు వెంకట్‌రాంరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, టాస్క్ కో ఆర్డినేటర్ నర్సింహులు, అధ్యాపకులు నందుగౌడ్, రమేష్, నిఖిత, దీపిక, నవీన, ఇస్రత్ సుల్తానా పాల్గొన్నారు.

సమస్యలన్నీ పరిష్కరించండి

ఉపాధ్యాయ ప్రాంత సంఘం రాష్ట్ర సహకోశాధికారి భాస్కర్ దేశ్


తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

పటాన్‌చెరు: కొత్త ప్రభుత్వంలో ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యలన్నీ పరిష్కారమవుతాయని భావించినా నిరాశే ఎదురయిందని ఉపాధ్యాయ ప్రాంత సంఘం రాష్ట్ర సహకోశాధికారి భాస్కర్ దేశ్ అన్నారు. సోమవారం సంఘం సభ్యులతో కలిసి తహసీల్దార్‌కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా పెండింగ్ బిల్లులు, సమస్య తీరుతుందని భావించినా ఎలాంటి ప్రయోజనం లేదని వాపోయారు. తెలంగాణ ఉపాధ్యాయ ప్రాంత సంఘం (తపస్) రాష్ట్రశాఖ ఇచ్చిన పిలుపు మేరకు నాలుగు దశల ఉద్యమ కార్యాచరణలో భాగంగా తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశామన్నారు. నవంబర్ 21లోపు సమస్య పరిష్కారం కాని యెడల నవంబర్ 23న పెద్ద ఎత్తున ధర్నా చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా కోశాధికారి రమేష్, దశరథ్, నరసింహులు, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

పోలీసులను అడ్డుకోవడం సిగ్గుచేటు

ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు నర్సింహారెడ్డి


సమావేశంలో మాట్లాడుతున్న నర్సింహారెడ్డి

పటాన్‌చెరు టౌన్: కేటీఆర్ బావమ్మర్ది డ్రగ్స్, విదేశీ లిక్కర్ కేసులో ఇంటి గేటు వద్ద కావాలి కాయడం సిగ్గుచేటు అని ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కరీంనగర్ జిల్లాలో దళితులైన మందని మధుకర్ హత్య, మరియమ్మల లాక్ అప్‌డెత్, వామన్‌రావు న్యాయవాదుల దంపతులను రోడ్లపై దారుణంగా హత్య చేసినప్పుడు ఎక్కడికి వెళ్లారని నిలదీశారు. డ్రగ్స్, విదేశీ లిక్కర్ తాగి తందనాలు ఆడుతున్న కేటీఆర్ బావమ్మర్ది పోలీసులకు పట్టుబడితే అరెస్టు చేయడానికి ఇంటికి వెళ్లిన పోలీసులను బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, మాజీ మంత్రి కేటీఆర్ అడ్డుకోవడం సిగ్గుమాలిన చర్య అని మండిపడ్డారు. ఇప్పటికే ఫామ్‌హౌస్‌ల పేరిట కేటీఆర్, హరీశ్‌రావు బంధువులు పూర్తిగా అక్రమ వ్యాపారంలో మునిగి తేలుతూ కోట్ల రూపాయలు వెనుకేసుకున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సంజీవరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎస్‌కే ఆతిక్, నాయకులు యువరాజ్ మోరే, శంకర్, అక్షిత్ తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ స్కాలర్‌షిప్‌లను విడుదల చేయాలి

ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మహేశ్



ధర్నా చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

సంగారెడ్డి టౌన్ : పెండింగ్ స్కాలర్‌షిప్‌లు వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మహేశ్ అన్నారు. సోమవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి, డిప్యూటీ తహసీల్దార్ విజయలక్ష్మికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా రూ. 6,500 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు పెండింగ్‌లో ఉన్నాయని ఆరోపించారు. మూడు సంవత్సరాల నుంచి బకాయిలు విడుదల కాకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారని వాపోయారు. ప్రభుత్వం స్పందించి వెంటనే విడుదల చేయాలని కోరారు. రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు రవి, సాయి, స్వప్న పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ ఆర్టీసీ కార్గో హోం డెలివరీ

సంగారెడ్డి టౌన్: ఆర్టీసీ కార్గోలో లాజిస్టిక్ హోండెలివరీ సేవలను ప్రారంభించామని ఆర్టీసీ రీజినల్ మేనేజర్ ప్రభులత అన్నారు. హైదరాబాద్‌లోని జంట నగరాలకు కార్గో సేవలు ఉపయోగపడతాయని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆర్టీసీ ఉద్యోగులు పాల్గొన్నారు.

◆ సిర్గాపూర్‌లో ప్రజావాణి



కల్హేర్(నారాయణఖేడ్): సిర్గాపూర్ తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. తహసీల్దార్ ఉమశంకర్ ఫిర్యాదులు స్వీకరించారు. సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని భరోసా కల్పించారు.

◆ పత్తితీత పనులు ప్రారంభం

మునిపల్లి(అందోల్): పత్తితీత పనులను రైతులు ప్రారంభించారు. సోమవారం మండలంలోని తాటిపల్లి, పెద్దలోడి, చీలపల్లి, మక్త్యాసారం గ్రామాల్లో పత్తితీత పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. వలస కూలీలకు రూ.11, గ్రామ కూలీలకు రూ.10 చొప్పున కిలోకు ఇస్తున్నట్లు రైతులు తెలిపారు.

◆ మందుబాబులకు జరిమానా

పటాన్‌చెరు టౌన్: డ్రంకెన్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన వాహనదారులకు కోర్టు జరిమానా, జైలు విధించింది. ఈ ఘటన పటాన్‌చెరు ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ట్రాఫిక్ సీఐ లాలూనాయక్ కథనం ప్రకారం.. ఆదివారం నిర్వహించిన డ్రంకెన్ అండ్ డ్రైవ్‌లో 15 మందిని పట్టుకున్నట్లు చెప్పారు. వీరిని సోమవారం సంగారెడ్డి కోర్టులో హాజరు పరచగా 13 మందికి ఒక్కొక్కరికి రూ.2 వేలు జరిమానా ఒక వ్యక్తికి రెండు రోజులు, మరో వ్యక్తికి మూడు రోజుల జైలు శిక్షతో పాటు జరిమానా విధించినట్లు ట్రాఫిక్ పోలీసులు పేర్కొన్నారు.

◆ మేకల పెంపకంపై శిక్షణ

జహీరాబాద్: శాస్త్రీయ పద్ధతిలో మేకలు, గొర్రెలను పెంచే విధానంపై డీడీఎస్–కేవీకే పశుసంవర్ధక శాఖ శాస్త్రవేత్త కైలాష్ పెంపకందారులకు శిక్షణ ఇచ్చారు. సోమవారం మండలంలోని దిడిగిగ్రామ శివారులోని కేవీకేలో నిర్వహించిన ఐదురోజుల శిక్షణా కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. మేకలు, గొర్రెల్లో రకాలు, వాటికి వచ్చే వ్యాధులు, మేత రకాలు, దాణా తయారీ, ఆయుర్వేద మందుల తయారీపై అవగాహన కల్పించారు. నట్టల మందులను ఉపయోగించే విధానం వివరించారు. శిక్షణలో మహిళా రైతులు హాజరై అనుమానాలను నివృత్తి చేసుకున్నారు. లక్నోకు చెందిన గోట్రస్ట్ రజత్, సీనియర్ శాస్త్రవేత్త వరప్రసాద్, పెంపకందారులు పాల్గొన్నారు.

◆ దుకాణాలకు అనుమతి తప్పనిసరి

జిన్నారం (పటాన్‌చెరు): బొల్లారం మున్సిపాలిటీలో టపాసుల దుకాణాదారులు పోలీస్ అధికారుల అనుమతులు తీసుకోవాలని బొల్లారం సీఐ గంగాధర్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. అనుమతులు లేకుండా దుకాణాలు ఏర్పాటు చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఖాళీ ప్రదేశాల్లో జనవాసాలకు దూరంగా షాపులు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

◆ ముత్తంగి పీఏసీఎస్ చైర్మన్‌గా భిక్షపతి

పటాన్‌చెరు టౌన్: పటాన్‌చెరు మండలం ముత్తంగి వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్‌గా భిక్షపతిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సోమవారం ఎన్నికల అధికారి భూమ్‌సింగ్ ఆధ్వర్యంలో డైరెక్టర్లంతా కలిసి భిక్షపతిని ఎన్నుకున్నట్లు చెప్పారు. రెండేళ్ల క్రితం చైర్మన్‌గా ఉన్న నారాయణరెడ్డి రాజీనామా చేయడంతో అప్పటి నుంచి భిక్షపతి ఇన్‌చార్జి చైర్మన్‌గా కొనసాగుతున్నారు. భిక్షపతి మాట్లాడుతూ.. వ్యవసాయ సహకార సంఘం నుంచి రైతులకు మెరుగైన సేవలు అందిస్తామని తెలిపారు.

◆ వీధి కుక్కల నుంచి కాపాడండి

సంగారెడ్డి ఎడ్యుకేషన్: మండల కేంద్రం కంగ్టిలో వీధి కుక్కలు, పందుల బెడద నుంచి ప్రజలను కాపాడాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాణిక్యం కోరారు. సోమవారం కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణిలో కలెక్టర్ క్రాంతికి వినతిపత్రం అందజేశారు. మాణిక్యం మాట్లాడుతూ.. కుక్కలు, పందులు వీర విహారం చేస్తున్నాయని అన్నారు. ప్రజలపై దాడులు చేసి గాయపరుస్తున్నాయని వాపోయారు. గాయపడ్డ వారికి వైద్యం అందక దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కేవీపీఎస్ కంగ్టి మండల అధ్యక్షుడు దాస్ జిల్లా కమిటీ సభ్యులు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు .

◆ పిల్లలకు పౌష్టికాహారం అందించాలి

సంగారెడ్డి టౌన్: శిశు గృహంలోని పిల్లలకు పౌష్టికాహారం అందించాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి రమేశ్ అన్నారు. సోమవారం సంగారెడ్డి పట్టణంలోని శిశు గృహాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా రమేశ్ మాట్లాడుతూ.. శిశు గృహంలోని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సఖి కేంద్రం, భరోసా కేంద్రాలను సందర్శించారు.

◆ కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

జిన్నారం (పటాన్‌చెరు): జిన్నారం మండలంలోని వావిలాల,సోలక్‌పల్లి గ్రామాల్లో మండల వ్యవసాయ అధికారి రాఘునాథ్ స్థానిక నాయకులతో కలిసి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్ మాట్లాడుతూ.. ప్రభుత్వం నేరుగా రైతుల నుంచి కొనుగోలు చేసేందుకే కేంద్రాలను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు. గిట్టుబాటు ధరకే ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేస్తోందన్నారు. కార్యక్రమంలో రైతు సహకార సంఘం చైర్మన్ శంకర్‌రెడ్డి, కాంగ్రెస్ మండల నాయకులు కృష్ణ, శ్రీకాంత్ రెడ్డి, రమేష్, రాజీవ్‌గౌడ్, శ్రీను, భాస్కర్, రమేష్, వెంకటేష్, రాజు, రవి పాల్గొన్నారు.

◆ ఆన్‌లైన్‌లో పరిహారం చెల్లింపు

జహీరాబాద్ టౌన్: నిమ్జ్ ప్రాజెక్టుకు భూములు ఇచ్చిన రైతులకు ఆన్‌లైన్‌లో పరిహారం చెల్లించినట్లు డిప్యూటీ తహసీల్దార్ జి.జనార్దన్ తెలిపారు. హద్నూర్‌లో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో రైతుల నుంచి సంతకాలు సేకరించామన్నారు. భూములు కోల్పోయిన 18 మంది రైతులకు రూ. 3.20 కోట్లు మంజూరు అయ్యాయని చెప్పారు. పరిహారం నిధులను సంబంధిత రైతుల బ్యాంక్ ఖాతాలో జమ చేశామన్నారు. పట్టా భూములకు ఎకరానికి రూ.15 లక్షల చొప్పున పరిహారం అందజేస్తున్నట్లు చెప్పారు.

◆ ప్రభుత్వానికి అండగా ఉద్యోగులు

సంగారెడ్డి : ఉద్యోగులు ప్రభుత్వానికి అనుగుణంగా నడుచుకుంటూ అండగా ఉంటారని టీఎన్జీఓ రాష్ట్ర అధ్యక్షుడు మారం జగదీశ్వర్ పేర్కొన్నారు. సోమవారం సంగారెడ్డి టీఎన్జీఓ భవనంలో జిల్లా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జగదీశ్వర్ మాట్లాడుతూ.. అడిగిన వెంటనే ప్రభుత్వం రెండు డీఏలు ఇవ్వడం సంతోషకరమన్నారు.ఉద్యోగులందరూ ఐక్యమత్యంతో ఉండి హక్కులు సాధించుకోవాలని తెలిపారు. రాష్ట్రంలోని ఉద్యోగులకు డీఏను విడుదల చేసిన సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

◆ చెక్కు అందజేత

నారాయణఖేడ్: కంగ్టి మండలం సర్దార్ తండాకు చెందిన స్వరూప్‌చంద్‌కు సీఎం సహాయనిధి నుంచి చెక్కు మంజూరైంది. సంబంధిత చెక్కును సోమవారం ఖేడ్‌లోని ఎమ్మెల్యే సంజీవరెడ్డి స్వగృహంలో డీసీసీ ప్రధానకార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి అందజేశారు. మాజీ ఎంపీటీసీ అర్జున్, నాయకులు సంగ్రాం, గిరిధర్ చౌహాన్, రాజు, డేవిడ్ పాల్గొన్నారు.